## ధరణి రద్దయితే భూములకు భద్రత కరువు..



జనగామ రూరల్, నవంబర్ 25 : కేసీఆర్ సీఎం అయ్యాక ధరణి తెచ్చి రైతుల భూములకు భద్రత కల్పించారు. ఇప్పుడు అరగంటలోనే రిజిస్ట్రేషన్లు సులభంగా అవుతున్నాయి. ధరణి వచ్చాక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోనే అరగంటలో ఇబ్బందులు లేకుండా అయిపోతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తేస్తామంటున్నారు. ధరణి ఎత్తేస్తే ఎనుకటి కష్టాలు తప్పవు. భూమికి భద్రత కరువవుతుంది. ధరణి తీసేస్తే పట్వారీ వ్యవస్థ మళ్లీ ముందుకు వచ్చి గ్రామాల్లో రైతుల మధ్య భూతగాదాలు పెరిగి అశాంతి నెలకొంటుంది. రైతుల మధ్య చిచ్చుపెట్టాలని చేసే కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి.

*- యేళ్ల సంతోష్‌రెడ్డి, పెద్దరాంచర్ల గ్రామం, జనగామ మండలం*

## 3గంటల కరెంట్‌తో వ్యవసాయం కష్టం



పాలకుర్తి, నవంబర్ 25 : రైతులకు 3గంటల కరెంట్‌తో ఎట్లా వ్యవసాయం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 24గంటల కరెంట్ వస్తుంది. ఉన్న వ్యవసాయ భూమిలో రెండు పంటలను సాగు చేస్తున్నాం. గతంలో కరెంటు కష్టాలతో ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు 24గంటలపాటు ఉచిత కరెంటు ఇస్తున్నా కూడా రైతులు పంటలకు కావాల్సినంతే కరెంటు వాడుకుంటరు. ఇక 10హెచ్‌పీ మోటర్లు అనేటివి నేను వినుడే కానీ ఇప్పటికైతే చూసింది లేదు. ఆ మోటర్లతో రైతులు అనేక కష్టాలు పడుతారు. కరెంట్ సరిపోదు. నాకు ఉన్న రెండు ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నం. సీఎం కేసీఆర్ సార్ వల్ల పంటలకు కరెంట్ కష్టం లేదు. మళ్లీ 3గంటల కరెంటు అంటే మేము వ్యయసాయం బంద్ చేసుకోవాలి.

*- లకావత్ ద్రస్, రైతు, దుబ్బ తండా, బమ్మెర పాలకుర్తి*





రోడ్డు షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

# రిస్క్ వద్దు.. కారుకు గుద్దు..


- కాంగ్రెస్ మాటలునమ్మి మోసపోవద్దు
- వారి పాలనలో కటిక చీకట్లు
- నాడు దొంగ రాత్రి కరెంట్..
- నేడు నాణ్యమైన 24గంటల విద్యుత్
- ఢిల్లీ గులాంలు కాంగ్రెస్, బీజేపీలు
- కేసీఆర్‌కు ప్రజలే హై కమాండ్
- ప్రియాంక ఉత్తరప్రదేశ్‌లో ఉత్తదే
- ఎక్కడా కనిపించని రాహుల్
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేయాలి
- మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి భారీ రోడ్డు షో



పాలకుర్తి రోడ్డుషోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 25 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లు, కరెంట్ కోతలు ఖాయమని, కాంగ్రెస్‌తో రిస్క్ వద్దు.. కారు ముద్దు అని, పాలకుర్తి ప్రజలు, ఓటర్లు ఆలోచించి ఓట్లు వేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుతూ నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభ, రోడ్డు షోకు మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నిండా మోసపోతామని ప్రజలను, రైతులను హెచ్చరించారు. కర్ణాటక రాష్ట్రంలో నమ్మి ఓట్లు వేస్తే పెనం మీది నుంచి పొయ్యిల పడ్డట్లు తయారైందన్నారు. అక్కడ 9గంటల కరెంట్ పోయి 5గంటల కరెంట్ వస్తోందని మండిపడ్డారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు పోయాయన్నారు. పెన్షన్ల ఖజానాకు గండిపడిందని చెప్పారు. రైతు బంధుకు రాంరాం చెప్పారన్నారు. గ్యారెంటీలు పోయి వారెంటీలు వచ్చాయన్నారు. యువశక్తికి దిక్కులేదన్నారు. ప్రియాంక్‌గాంధీ పత్తా లేదు..రాహుల్ జాడ లేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి కరెంట్‌పై సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. రైతాంగానికి మూడు గంటల కరెంట్ ఇస్తాననడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనమన్నారు. 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేయడం సాధ్యమా..? అని ప్రశ్నించారు. రైతులను ఆగం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. కాంగ్రెస్ పాలనలో దొంగరాత్రి కరెంట్ వచ్చిందన్నారు. 24గంటల కరెంట్ కావాలంటే కారు గుర్తుకు దయన్నకు ఓటు వేయాలని కోరారు. రైతు బంధు ఎకరం ఉన్నా రూ.15వేలే, 10ఎకరాలు ఉన్నా రూ.15వేలే ఏడాదికిఇస్తామని రైతులను కాంగ్రెస్ నాయకులు మోసం చేయాలని చూస్తున్నారన్నారు. అదే సీఎం కేసీఆర్ రైతు బంధు ఎకరం ఉన్నా రూ.16వేలు, 10ఎకరాలు ఉంటే లక్ష 60వేల రూపాయలు ఇస్తామన్నారు. రైతులు కాంగ్రెస్ మోసాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా రైతు బంధు డబ్బుల విడుదలకు ఎలక్షన్ కమిషన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధర్మం వైపే దేవుడు నిలబడ్డాడన్నారు. సోమవారం నుంచి రైతు బంధు డబ్బులు విడుదల చేస్తామని చెప్పారు. రైతులను బిచ్చగాల్లు చిల్లర గాల్లు అన్న రేవంత్‌రెడ్డిని రైతులు ఓటుతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ కూడా 75శాతం చేశామన్నారు. మరో 25శాతం ఎన్నికల కమిషన్ ఆమోదం తీసుకుని వేస్తామన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో మూడు స్థానాలు గెలిపించలేని ప్రియాంకగాంధీ తెలంగాణలో 30స్థానాలు గెలిపిస్తుందట అని ఎద్దేవా చేశారు. రాహుల్ ఎక్కడా కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీల నాయకులు ఢిల్లీ గులాంలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలే సీఎం కేసీఆర్‌కు హై కమాండ్ అన్నారు. కాంగ్రెస్ నమ్మితే అన్ని పథకాలు బంద్ అవుతాయన్నారు. అందుకే రిస్క్ వద్దు.. కారు ముద్దు అని హరీశ్‌రావు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తండాలు ప్రత్యేక జీపీలుగా ఆవిర్భవించాయన్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి సీఎం కాగానే గిరిజన బంధు అమలు చేస్తామన్నారు. దళితులకు దళిత బంధు ఇస్తామన్నారు. ఇంటి ముందు అభివృద్ధి చూసి ఓట్లు వేయాలని సూచించారు. పాలకుర్తిలో ఆత్మగౌరవానికి నోట్ల కట్టలకు మధ్య పోటీ అన్నారు. ఇంటి పార్టీ బీఆర్‌ఎస్‌కే పట్టం కడుతారన్నారు. మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సమావేశంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు, రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు, గాంధీనాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



బిల్డింగ్‌పై నుంచి రోడ్డు షోను తిలకిస్తున్న ప్రజలు

## 70వేల మెజార్టీతో గెలుస్తా : మంత్రి ఎర్రబెల్లి



రోడ్డుషోలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

గత పదిహేనేళ్లుగా పాలకుర్తి నియోజక వర్గ ప్రజల గుండెల్లో ఉన్నానని, తాను ఎమ్మెల్యేగా 70వేల మెజార్టీతో గెలుస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పాలకుర్తిలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభ, రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ దయతో, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. తాను నియోజకవర్గానికి పాలకుర్తి ప్రజలకు చేసిన సేవనే తనను భారీ మెజార్టీతో గెలిపిస్తుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పెద్ద గ్రామానికి 200ఇళ్లు, చిన్న గ్రామానికి 100ఇళ్లు ఇప్పించాలని మంత్రిహరీశ్‌రావును కోరారు. పాలకుర్తిని రెవెన్యూ డివిజన్‌గా, రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరారు. తొర్రూరులో రిజిస్ట్రార్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నియోజక వర్గంలో నూతనంగా ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలకులు పాలకుర్తి నియోజకవర్గాన్ని ఏనాడూ పట్టించుకోలేదని చెప్పారు. అభివృద్ధిని చూసి గెలిపించాలని కోరారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన దయన్నకు పాలకుర్తి ప్రజలు పట్టం కట్టి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పాలకుర్తి ప్రజలే తన కుటుంబమన్నారు. పాలకుర్తి ప్రజల కష్టసుఖాలు అత్తాకోడళ్లకు ఏం తెలుసు అని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జనమా..వనమా..

- దారులన్నీ.. ఏరులై..
- జనహోరు..కారుజోరు..
- పూల సింగిడి.. హరీశ్‌రావు సందడి..



రోడ్‌షోలో బిత్తిరి సత్తి ఆటపాట

పాలకుర్తి రూరల్, నవంబర్ 25 : దారులన్నీ... ఏరులై సాగాయి... జన మా.. వన మా అనే విధంగా వేలాదిగా తరలివచ్చారు... గుంపులు గుంపులుగా గులాబీ వనాలై కదిలి వచ్చారు.. దయాకర్‌రావు గెలుపే లక్ష్యమంటూ ఉసిల్ల పుట్టలై ఊర్లన్నీ కదలి వచ్చాయి.. పోరుగడ్డ పాలకుర్తి గులాబీమయమైంది.. సమ్మక్క సారక్క జాతరా హరీశ్‌రావు సభనా అనే విధంగా నడిచిం ది. పూల సింగిడిలో మంత్రి హరీశ్‌రావు సందడి చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిని ప్రజలకు అశేషంగా తరలివచ్చిన జనవాహిణికి హరీశ్‌రావు ప్ర త్యేకంగా అభివాదం చేశారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాటలు ప్రతి ఒ క్కరిని ఆలోచనలో పడేశాయి. బిత్తిరి సత్తి ఆటపాట అలరించింది. గిద్దె రాం నర్సయ్య, రేలారే గంగ, కనకవ్వ జబర్దస్త్ రాజమౌళి ఆటపాటలు సబికులను ఆకట్టుకున్నాయి. సభతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు ఖాయమైంది.. ప్రతిపక్షాలకు స్థానం లేకుండా పోయింది.

## బీఆర్‌ఎస్‌లో పలువురు చేరిక

కొడకండ్ల, నవంబర్ 25 : మండలంలోని చెరువు ముందు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాంకుడోత్ రంగ్య, ధరావత్ కమిలి, రాములు, సోమన్న, శ్రీను, యాకూబ్, వెంకన్న, నవీన్, వెంకటేశ్, వీరు నాయక్ బీఆర్‌ఎస్‌లో చేరారు. శనివారం బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు ధరావత్ వీరన్న ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో సమగ్రాభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకే మా మద్దతు అని, ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు పనిచేస్తామన్నారు.



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

## 'ఎర్రబెల్లి'ని ఆశీర్వదించాలి

### ఇంటింటా ప్రచారంలో ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

పాలకుర్తి నవంబర్ 25 : నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారికి సేవకుడిలా పనిచేస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదరించి మరో సారి ఆశీర్వదించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ శనివారం మండల కేంద్రంతోపాటు కిష్టాపురం, పలు గిరిజన తండాల్లో ఉషాదయాకర్‌రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**సీతారాంపురంలో ఊపందుకున్న ప్రచారం**

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. మండల నాయకుడు బస్వ మల్లేష్ నేతృత్వంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలిరాగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కేసీఆర్ పథకాలను వివరిస్తూ దయన్న కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బస్వ వెంక న్న, వీరాచారి, ఉపసర్పంచ్ ఎండీ యాకూబ్ పాషా, పైండ్ల రవి, బూత్ కన్వీనర్లు దూడల కొంరయ్య, బస్వ రమేశ్, ఆలకుంట్ల శేఖర్, యూ త్ సభ్యుడు పాషా, వన్నెకల్ల శివ, ఎలకొండ అంజ య్య, ఆవుల వీరన్న, గుడికుంట్ల మల్లయ్య, బండారు యాదయ్య, గుంటి బాస్కర్, యాద య్య, చీమల నర్సయ్య, వరికల శివాజీ పాల్గొన్నారు.